విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు శుక్రవారం 07 మే 2024

సాగు, తాగు నీటికి ప్రాధాన్యతనిస్తాం : బైరెడ్డి

- నంద్యాలలో అరాచకాలు సాగనివ్వం
- జగన్ అరాచక పాలనకు చరమ గీతం పాడారు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చమర గీతం పాడారని, వైసీపీకి ప్రజలు చావు దెబ్బ కొట్టారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కేంద్రంలోని టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితోపాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలల్లో టీడీపి అభ్యర్థులను ప్రజలు గెలిపించారన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరుపున కోటీశ్వరులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పోటీ చేస్తే టీడీపీ తరుపున ప్రజా సేవ చేసే సాధారణ అభ్యర్థులు పోటీలో నిలబడ్డరన్నారు. వైసీపీ నాయకులు చేసిన రౌడీయిజం, భూదందాలు, చేసిన వీరికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఏడు నియోజకవర్గాల్లో వైసీపీని మట్టి కరిపించి టీడీపీ అభ్యర్థులు స్వీప్ చేశారన్నారు. వైసీపీ వాళ్ళ వాళ్ల గోతులు వాళ్లే తీసుకున్నారని బైరెడ్డి విమర్శించారు. పట్టణంలో వైసీపీ నాయకులు ఐదేళ్ల కాలంలో రౌడీయిజాన్ని పోషించారాని, డబ్బు సంచులతో ఇక్కడికి వచ్చి గొడవలు సృష్టించాలని చూస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నాయకులను హెచ్చరించారు. నంద్యాలకు చరిత్ర ఉందని అలాంటి నంద్యాల పవిత్రతను చెడగొట్టాలని చూస్తే సహించేది లేదని, వ్యాపారులకు, ప్రజలకు అండగా ఉంటామని బైరెడ్డి స్పష్టం చేశారు. నంద్యాలలో రౌడీలను వదలి పెట్టేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేయించి జైల్లో పెట్టిస్తామని బైరెడ్డి పరోక్షంగా రౌడీ షీటర్లను హెచ్చరించారు. ప్రభుత్వం కొలువ య్యాక జిల్లాలో ప్రధానంగా పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ప్రజలను మోసం చేశారని బైరెడ్డి ఘాటుగా స్పందించారు. ఆ పేరుతో మట్టి త్రవ్వి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు.

భారీ వర్షంతో పొంగిన వంకలు, వాగులు

- వాగులో కొట్టుకుపోయిన కారు
- నిలిచిపోయిన రాకపోకలు
- వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మిడుతూరు : బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరద ఉధృతి కొనసాగింది. మిడుతూరు-నంద్యాల ప్రధాన రహదారిలో కాకిలేరు వాగు బ్రిడ్జి, చింతలపల్లి రహదారిలో ఉన్న బ్రిడ్జి,49 బన్నూరు కుందూనది, తల ముడిపి బ్రిడ్జిలు ఎక్కి వాగులు ,వంకలు పొంగి పొర్లాయి. రోడ్లమీద వర్షం నీళ్లు విపరీతంగా రావడంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మిడుతూరు ఎస్సీ కాలనీల్లో ఇళ్లల్లోకి నీళ్లు విపరీతంగా రావడంతో కాలనీవాసులు ఇబ్బంది లకు గురయ్యారు. కాల నీకి చెందిన విద్యాపోగుల రాజు తన కలంలో ఉన్న కారు నీటి ప్రవాహానికి కొట్టుకు పోయింది. కాలనీ వాసులు ట్రాక్టర్ సహాయంతో కారును బయటికి తీశారు. మండలంలో వరద ఉధృత పెరిగిందని స్థానిక టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఫోన్ లో ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వగా వెంటనే హుటాహుటిన గ్రామానికి చేరుకొని ఎస్సీ కాలనీ ప్రజలతో ఆయన మాట్లాడారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు. వరద ప్రాంతాల్లో స్థానిక తహశీల్దారు టి.తులసిమ్మతోపాటు రెవెన్యూ సిబ్బంది, స్థానిక ఎస్సై జగన్ మోహన్, ఎంపీడీవో గంగావతిలు పర్యటించారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వర్షంతో కూలిన మిద్దె

విశాలాంధ్ర - మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరులో బుధవారం రాత్రి నుండి ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ మిద్దె అకస్మాత్తుగా గురువారం కుప్పకూలింది. ప్రమాదవశాత్తు ఇంట్లో ఎవరు లేని సమయంలో మిద్దె కూలిపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని ఆమె వాపోయారు. భారీ వర్షం కారణంగా కాకిలేరు వాగు పొంగి ఎస్సీ కాలనీలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కాలనీలో పర్యటించారు. మిద్దె కూలిపోయిన పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలిం చారు వెంకట లక్ష్మమ్మతో మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

టీడీపీ నాయకుడు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - మిడుతూరు : మండల పరిధిలోని కడుమూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అబ్దుల్ హలీం బుధవారం రాత్రి 9:00 గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, ఇద్రుష్, సుధాకర్ రెడ్డి, మాక్బుల్, ఉబేదుల్లా, భాస్కర్, హాజమత్, పరుశారం, దాసు, రాజారావు, రాజు, కురువ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతి కేసు నమోదు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని మాయలూరు గ్రామానికి చెందిన లక్ష్మీపుల్లమ్మ (54) అనే మహిళ మృతి చెందడం పై స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామాంజనేయులు రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన జయ రాజు, జగ్గన్నలు ఘర్షణ పడుతున్న తరుణంలో వారిని విడిపించేందుకు లక్ష్మీపుల్లమ్మ అక్కడికి వెళ్ళింది. ఆ సమయంలో లక్ష్మీపుల్లమ్మకు బీపీ అధికమై స్పృహ కోల్పోయి కింద పడింది. చికిత్స నిమిత్తం కుమారుడు జనార్ధన్ ఉయ్యాలవాడ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. అక్కడి నుండి కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతు రాలి కుమారుడు జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్పష్టం చేశారు.

భార్యతో చనువుగా ఉంటున్నారని మందలింపు

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : తన భార్యతో చనువుగా ఉంటున్న ఇద్దరిని మందలించిన భర్త దారుణ హత్యకు గురైన ఘటన మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అసలే ఎన్నికల ఫలితాల వేడిలో ఉన్న మండలంలో ఒక్కసారిగా హత్య ఘటన చోటు చేసుకోవడంతో మండల ప్రజలు ఆందోళన చెందారు. గురువారం కొలిమిగుండ్ల సిఐ గోపీనాథ్ రెడ్డి వివరాల మేరకు గ్రామానికి చెందిన మంజుల నాగేంద్ర (34)ను దుండగులు దారుణంగా హత్య చేశారు. అదే గ్రామానికి చెందిన మంజుల రామాంజి, పెద్ద పుల్లయ్య లతో తన భార్య చనువుగా ఉండడంతో వారిని నాగేంద్ర మందలించాడు. దీన్ని మనసులో పెట్టుకొని నాగేంద్రను రామంజి, పెద్ద పుల్లయ్యలు మనోహర్‌తో కలిసి బుధవారం రాత్రి మద్యం తాగడానికి అని గ్రామ సమీపంలోని గంగమ్మ గుడి సమీపంలోకి తీసుకువెళ్లారు. నాగేంద్ర తో కలిసి మద్యం సేవించిన తరువాత ముగ్గురు రాళ్లతో కొట్టి నాగేంద్రను హత్య చేసి పారిపోయారన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి అన్న నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మొక్కుబడులు తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, డిఎం బాష, మస్తాన్, సింహాద్రి, శకూర్, షరీఫ్, మహమ్మద్, ఓబయ్య, రమణారెడ్డి, లక్ష్మయ్యలు భూమా అఖిలప్రియ గెలుపు సందర్భంగా గురువారం మండలంలోని పెద్ద వంగలి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. కడప జిల్లాలోని మైలవరం డ్యామ్ సమీపంలోని గైబుసాపహాడ్ దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భూమా అఖిలప్రియ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మొక్కుబడులు తీర్చుకున్నామన్నారు.

బీసీజీ టీకా తప్పనిసరి

విశాలాంధ్ర - చాగలమర్రి : టీబీ నివారణకు బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ అన్నారు. గురువారం పట్టణంలోని సచివాలయాల్లో వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 870 మందికి బిసిజీ టీకాలు వేసామన్నారు. ఈ టీకాలను ప్రతి గురువారం సచివాలయల పరధిలో 18 నుండి 60 ఏళ్ళ పైబడిన వారికి ఈ టీకాలు వేస్తామన్నారు.

గెలుపుతో బాధ్యత పెరిగింది

- నంద్యాల ప్రజలకు రుణపడి ఉంటా
- ప్రతి హామీని నెరవేరుస్తా
- నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : అధికార వైసీపీని చెల్లా చెదురు చేసిన చారిత్రక విజయం కూటమి బాధ్యతను మరింత పెంచిందని మాజీమంత్రి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల టిడిపి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో నాకు 40 ఏళ్ల రాజకీయ పరిచయం ఉందని, ఎన్నోసార్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులయ్యారని, ఆయన అధ్యక్షులుగా ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందన్నారు. తనకు అభినందనలు తెలియ జేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు లో ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన నేనుంటానని హామీ ఇస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కసారి అధికారం ఇచ్చాక ఏం చేసినా సహిస్తారనీ, భరిస్తారనే తరహాలో వ్యవహరించడంతోనే వైకాపాను కిలోమీటర్ల లోతున భూమిలో పాతిపెట్టేశారని చురకలు వేశారాయన. ఈ నేపథ్యంలోనే నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణం కోసం సునామీ లాంటి తీర్పునిచ్చిన ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మొదటి రోజు నుంచే వారికి సేవకులమనే బాధ్యతతో ఉంటామని తెలిపారు. అహంకారానికి మూల్యంగానే వైకాపాను ప్రజలు 151 నుంచి 11కి పడేశారన్నారు. ఈయన వెంట టిడిపి నాయకుల, కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

15 ఏళ్లుగా ఆగిన కస్తూర్బా ప్రహరీ పనులు

విశాలాంధ్ర - చాగలమర్రి: చాగలమర్రి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను 2007లో ప్రారంభించారు. పాఠశాల భవనం ప్రహరీ పనులకు రూ.20 లక్షలు నిధులు కేటాయించారు. పాఠశాల ఇరు వక్కల ప్రహరీ పనులు పూర్తి చేసినప్పటికీ ముందు భాగాన పనులు ఆగిపోయాయి. దీనివల్ల రక్షణ ఏర్పాటు చేయలేదు. 15 ఏళ్ల గడిచిన ప్రహరీ పనులు అసంపూర్తిగా ఉండిపోయాయి. పాఠశాల ఆవరణలో ఇంటర్ కళాశాల ప్రారంభించారు. ప్రహరీ పనులు చేపట్టలేదు. దీంతో కళాశాల విద్యార్థినులు, పాఠశాలలో చదివే విద్యార్థినులకు రక్షణ కొరవడింది. పాఠశాలలు తెరిచే నాటికి ప్రహరీ పనులు పూర్తి చేసి రక్షణ గేటు ఏర్పాటు చేయాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్వోను వివరణ కోరగా ప్రహరీ పనులకు స్థల వివాదమే ఆటంకం అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించి ప్రహరీ పనులు చేపట్టేలా చూడాలని కోరారు.

పాతపాడు సర్క్యులేషన్ ట్యాంకు గండి

విశాలాంధ - బనగానపల్లె : మండలంలోని యాగంటి క్షేత్రం సమీపంలో ఉన్న పాతపాడు ఫర్కులేషన్ ట్యాంకు బుధవారం రాత్రి కురిసిన వర్షం వలన కట్ట తెగిపోవడం జరిగింది. నీళ్లు ఉన్నంతవరకు పాతపాడు గ్రామంలో ఉన్న రైతుల వంట పొలాల్లో బోర్లలో నీరు పుష్కలంగా ఉండి వంటలు పండేవి . ఈ నీరు పైన కురిసిన వర్షాల వలన ఎత్తిపోతల నీరు ఫర్కులేషన్ ట్యాంకు చేరుతుంది. చేరిన నీరు పార్కులేషన్ ట్యాంకు కట్ట తెగిపోవడంతో వృధాగా నీరు జూరెరు వాగులో చేరడం జరిగింది. ఇన్ని సంవత్సరాలు నీళ్లు లేక ఇబ్బంది పడిన పాతపాడు, వీరాపురం గ్రామ కట్ట తెగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి భారీ వర్షం కురవడం జరిగింది. దద్దనాల చెరువుకు వర్షపు నీరు చేరడంతా పదమటి పల్లె సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డ్రోన్‌ల ఉపయోగం అన్నదాతలకు వరం

విశాలాంధ్ర - శిరివెళ్ల : వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం చోటు చేసుకున్నదని నూరాణి అగ్రికల్చరల్ డీలర్ అన్నారు. మండల కేంద్రంలోని నూరాణి మసీదు ఎదురుగా అగ్రికల్చరల్ స్ప్రేయింగ్ డ్రోన్ ల సేల్స్ అండ్ సర్వీస్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిరివెళ్ల మెట్ట సమీపంలోని వ్యవసాయ భూములపై డ్రోన్ స్ప్రేయింగ్‌లతో డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణములో ఉన్న పంట పొలాల్లో పిచికారి చేస్తుందని చీడపీడల నివారణ అతి సులువుగా జరుగుతుందని నూరాణి అగ్రికల్చరల్ స్ప్రేయింగ్ డ్రోన్ డీలర్ తెలిపారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో రోజురోజుకు డ్రోన్ల ఉపయోగం జరుగుతున్నదని అన్నారు.. రైతులకు డ్రోన్లు ఎంతో మేలు చేస్తాయనీ. వృథా ఖర్చును నివారించి. సమయం ఆదా అవుతుందనీ గతంలో ఐదు నిమిషాల్లో ఒక్క ఎకరం పొలానికి మందులు పిచికారీ చేయాగా నేడు రెండున్నర నిమిషానికే ఒక ఎకరా పొలాన్ని సమర్థవంతంగా పిచికారి చేసే అత్యాధునిక డ్రోన్ తమ వద్ద అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ డ్రోన్ ల కారణంగా సకాలంలో రైతులు సాగు చేసే వంట పొలాల్లో చీడ పీడల నివారణ జరిగి దిగుబడి పెరుగుతుందన్నారు. శిరివెళ్ల నూరాణి మసీదు ఎదురుగా ఏర్పాటు చేసిన సేల్స్ సర్వీస్ సెంటర్లో రైతులకు, డ్రోన్ల ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పురుగు మందులు, పిచికారీ, వాటర్ మోతాదు, మోటార్ల పనితీరు. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్ షేక్ రఫీ,నజీర్, అమీర్, షరీఫ్, బీసీ ఫీదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం గడ్డా... బుడ్డా రాజశేఖర్ రెడ్డి అడ్డా

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్ : శ్రీశైలం నియోజకవర్గం, నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణంలోని స్థానిక రఘునాథ్ సెంటర్లో టీడీపీ శ్రేణులు కార్యకర్తలు బాణా సంచాలు కాల్చి, కేక్ కట్ చేసి భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు ఆత్మకూరు పట్టణంలో భారీ ర్యాలీగా బయలుదేరి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, శివ ప్రసాద్ రెడ్డి, నూర్ బేగ్, ఇబ్రహీం ఖలీలుల్లా, రేడియం నూర్, షాలి పైల్వాన్, పసిఫిల్ మున్నా, మోటర్ షఫీ, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిలప్రియ విజయంతో మొక్కుబడి తీర్చుకున్న నాయకులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని కోట కందుకూరు గ్రామం ముస్లిం సోదరులు ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా అఖిల ప్రియ గెలిస్తే 101 టెంకాయలు కొడతామని మొక్కుబడి చేసుకున్నారు. అఖిల ప్రియ భారీ మెజార్టీతో గెలవడంతో గురువారం గ్రామంలోని దర్గా నందు మాజీ జడ్పీటీసీ సభ్యులు సుద్ద పల్లె చాంద్ బాష, సివిల్ కాంట్రాక్టర్ నన్నేభై గారి జిలాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు 101 టెంకాయలు కొట్టి తమ మొక్కుబడినీ తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చాంద్ బాష, జీలాన్ మాట్లాడుతూ తమ నాయకురాలు, ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ఆళ్ల పెద్ద సుబ్బయ్య, ఇస్మాయిల్ , మాబుపీరా, మహబూబ్ బాష, పక్కిర్ బాష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పడండి : సీఐ

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: సార్వత్రిక ఎన్నికల పర్వం ముగిసింది, గ్రామాల్లో అభివృద్ధి చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డు లను పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో కక్షలకు, కార్పన్యాల జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవనం కొనసాగించాలన్నారు. తమ పిల్లలను మంచి చదువులు చదివించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తల్లితండ్రులు కృషి చేయాలన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైతే ఘర్షణలకు దిగకుండా పోలీసులను ఆశ్రయించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని పరిస్థితులపై స్థానిక ఎస్సై రామాంజనేయులురెడ్డి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

గెలుపుకు కృషి చేసిన వారికి ఘన సన్మానం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో టీడీపీ అభ్యర్థి ,మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గెలుపుకు విశేషంగా కృషి చేసి 3 వేలకు పైగా మెజార్టీ తెప్పించి ఎమ్మెల్యే గా గెలిపించిన టీడీపీ నాయకులకు ఘన సన్మానం చేశారు. పట్టణంలో 23 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. పట్టణంలో 21 ,620 ఓటర్లు ఉండగా , 16 ,646 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వెలుగోడు పోలింగ్ బూత్‌లు 12 రౌండ్ నుంచి లెక్కించారు. 11 రౌండ్‌లో 3 వేల మెజార్టీ వైసీపీకి ఉండగా, 12రౌండ్‌లో మెజార్టీ వైసీపీకి 325కు దించారు. 13, 14, 15 రౌండ్‌లు వరుసగా టిడిపి మెజార్టీ పొందింది. 3 వేలకుపైగా మెజార్టీ తెప్పించారు. టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్ సాహెబ్, బియ్యం ముర్తుజ ఆధ్వర్యంలో గురువారం వెలుగోడు పార్టీ ఆఫీస్‌లో మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, మాజీ సర్పంచ్ కలాం, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్ రెడ్డి పాల శంకర్ రెడ్డి, మోమిన్ రసూల్, మద్దెల శంకర్ రెడ్డి, టైలర్ సయ్యద్, మాలిక అహ్మద్ సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా వర్షం

విశాలాంధ్ర -కొలిమి గుండ్ల: మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారు జాము వరకు మోస్తారు వర్షం కురిసింది. మదనంతపురం, బంధార్లపల్లి, చింతలాయిపల్లి, కొలిమి గుండ్ల, ఇటిక్యాల, రాఘవ రాజుపల్లి, కనకాద్రి పల్లి, మీర్జాపురం తదితర గ్రామాలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంపడ్డది. ఉరుముల మెరుపుల దాటికి పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో గురువారం మధ్యాహ్నం అధికారులు పునరుద్ధరించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఆయా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య తీరింది. ఈ వర్షాలతో సాగు పొలాలలో తేమ శాతం పెరగడంతో రైతన్నలు వ్యవసాయ పనులకు సమాయత్త మవుతున్నారు.

రాజోలి ఆనకట్టపై పొంగి ప్రవహించిన వరద నీరు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని రాజోలి ఆనకట్టపై గురువారం వరద నీరు పొంగి ప్రవహించింది. జిల్లాలో ఎగువన కురిసిన వరద నీరు ఆనకట్టకు చేరింది. ఆనకట్టపై పొంగి ప్రవహించినట్లు కేసీ కెనాల్ ఏఈ జమాల్వలి తెలి పారు. ఆనకట్ట వద్దగల గేట్లను ఎత్తి కడప జిల్లావైపుగల కుందూకు నీటిని విడుదల చేశామని చెప్పారు. కుందూలో 4 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని తెలిపారు. నెల రోజుల నుంచి నీరు లేక ఒట్టిపోయిన రాజోలి ఆనకట్ట వద్ద వరద నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. పరిసర గ్రామాల రైతులు, కూలీలు, మూగ జీవాలకు దాహం తీరినట్లైంది.

ఎమ్మెల్యే గౌరుకు శుభాకాంక్షలు నాయకులు

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,గౌరు వెంకటరెడ్డిలను గురువారం జూపాడుబంగ్లా టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, సంపత్ కుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. కర్నూలులోని మాధవి నగర్‌లో వారి స్వగృహానికి వెళ్లి ఎన్నికలలో పాణ్యం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందినందుకు గౌరు చరిత రెడ్డికి శుభకాంక్షలు తెలిపి శాలువాతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, వేణుగోపాల్, నాగేంద్ర గౌడ్, అల్లి సాహెబ్ ,వడ్డే వెంకటయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. 101

చంద్రబాబు, లోకేష్‌లను కలిసిన బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: ఉండవల్లి చంద్రబాబు నివాసంలో టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు బనగానపల్లె నియోజకవర్గంలో మంచి మెజార్టీతో గెలుపొందిన బీసీ జనార్ధన్ రెడ్డిని అభినందించి రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు.

బీసీ ఇందిరమ్మ, బీసీ రాజారెడ్డికి అభినందన వెలువ

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లె ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో బీసీ జనార్దన్ రెడ్డి గెలుపొందడంతో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో బిసి ఇందిరమ్మకు, బిసి రాజారెడ్డి కార్యాలయంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన నియోజవర్గ టిడిపి కార్యకర్తలు నాయకులు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ కార్యకర్తల కృషితో అత్యధిక మెజార్టీ సాధించినట్లు అందువలన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. వాణిజ్య విభాగ్య చైర్మన్ టంగుటూరి సీనయ్య, ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, ఖాదర్, నాగేంద్ర రెడ్డి, మల్లారెడ్డి, బాలిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

భారీ వర్షంతో రాకపోకలు బంద్

విశాలాంధ్ర-బేతంచెర్ల : భారీ వర్షం తో బేతంచెర్ల నుండి డోన్ కు రాకపోకలు నిలిచిపోయాయి. బుధవారం రాత్రి ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా హెచ్. కొట్టాల, ఆర్.ఎస్.రంగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దమోరి బ్రిడ్జి పై వరద తీవ్రత ఎక్కువై తెగి పోవడంతో డోన్ కు వెళ్లే వాహనాలు నిచిపోయాయి. ఈ బ్రిడ్జి తెగిపోవడం తో మండలంలోని వివిధ గ్రామాల కు వెళ్లే ప్రజలు సైతం ఇబ్బందులు ఎదుర్కొవడం శోచనీయం.రహదారి విస్తరణలో భాగంగా బ్రిడ్జి మరమ్మతులు విషయంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంమే ప్రస్తుత పరిస్థితికి కారణమంటూ మండల ప్రజలు, వాహనదారులు బహిరంగంగానే విమర్శించడం గమనార్హం.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు శుక్రవారం 07 మే 2024

ఎవ్వరూ అధైర్య పడొద్దు : కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - కోడుమూరు: కోడుమూరు నియోజక వర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగనన్న అభిమానులందరూ అధైర్య పడకుండా, ధైర్యంగా ఉండాలని కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్‌లు అన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు హామీని ఇచ్చారు. గురువారం కర్నూలులోని డాక్టర్ ఆదిమూలపు సతీష్ నివాసంలో వైసీపీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోట్ల హర్ష,ఆదిమూలపు సతీష్ లు మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ అందిస్తామన్న పథకాలకు ప్రజలందరూ ఆకర్షితులై మనము ఓటమి చెందామని చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అండగా ఉంటూ,5 సంవత్సరాలు వారికి వెన్నంటి ఉంటామని భరోసానిచ్చారు. ప్రజలకు వైయస్సార్సీపి ప్రభుత్వం ఎలా పథకాలు అందించిందో తెలుగుదేశం ప్రభుత్వం కూడ మేనిఫెస్టో ప్రకారం ప్రజలందరికీ పథకాలు అందజేసే విధంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గం నుంచి సుమారు 80వేల మంది ప్రజలు మనకు అండగా నిలిచారనీ వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు రఘునాథ్ రెడ్డి,మండల కన్వీనర్ రమేష్ నాయుడు,గుంతకంటి మల్లారెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ బిల్డింగ్‌లో కొనసాగుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: జిల్లాలో మర్షియల్ బిల్డింగ్‌లో కొనసాగుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, పీడీ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజులు డిమాండ్ చేశారు. గురు వారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఏఐ ఎస్ఎఫ్, పిడి ఎస్‌యూ, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆర్ఐఓ గురువయ్య శెట్టికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కె.భాస్కర్, సోమన్న, నాగరాజులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఎన్120, ఎన్40, సూపర్ చైనా, మెడికల్ ఐసీ, స్పార్క్ ఐఐటీ ఫౌండేషన్ తదితర కోర్సుల పేరిట కార్పొరేట్ కళాశాలలు లక్షలకుపైగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంగట్లో సరుకుల్లా పుస్తకాలను రూ.8 వేల నుండి 15 వేల వరకు కళాశాల నందు బహిరంగ అమ్ముతున్నారని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలపై విజిట్ చేసి పుస్తకాల అమ్ముతున్న కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కమర్షియల్ బిల్డింగులు, రేకుల షెడ్లలో కనీసం వసతులు లేకుండా కళాశాల నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి కళాశాలలో సీజ్ చేయాలని వారు కోరారు. అకాడమీ, కోచింగ్ సెంటర్ పేరుతో కళాశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపా ధ్యక్షుడు రమణ, నగర అధ్యక్షుడు దామోదర్, ఏఐఎస్ ఎఫ్ నాయకులు అజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, ఉదయ్, వరుణ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్, పుష్ప హాస్పిటల్, వినాయక హాస్పిటల్‌లో జరుగుతున్న దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉచితంగా గైనిక్ సేవలు అందించాలని డిమాండ్ చేశారు.

కామ్రేడ్ చంద్రా రాజేశ్వరరావు పోరాటం ఎనలేనిది

విశాలాంధ్ర - ఆదోని : భారత స్వాతంత్ర సమరయోధుడు సామ్యవాది తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యేక పాత్ర పోషించిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే అజయ్ బాబు, సిపిఐ సీనియర్ నాయకులు కే లక్ష్మి రెడ్డి, సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావిరాజు, సీపీఐ నాయకులు హుసేని ఎల్లప్ప మెకానిక్ వలి సూరి తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పుట్టినప్పటి నుంచి మరణించేంతవరకు కమ్యూనిస్టు పార్టీకి ఎన్నో సేవలు అందించారని పార్టీ నిర్మాణం కొరకు ఆయనకు ఉన్న యావత్ ఆస్తిని పార్టీ సేవలకు ఉపయోగించాలని అలాంటి మహనీయులను ప్రతి సంవత్సరం గుర్తు చేసుకోవడం తాము చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తుంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం చేయవలసిన అవసరం ఆసన్నమైనదని గుర్తు చేశారు.

దళితుల సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర -గోనెగండ్ల: దళిత సమస్యల పరిష్కారం పట్ల పాలకవర్గాల దృష్టి లేని కారణంగానే దళితుల సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుని ఉన్నాయని, మెజారిటీ ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోబడ్డ నూతన ప్రభుత్వమైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని కెవిపియస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ ఆనంద్ బాబు కోరారు. గురువారం కెవిపియస్ గోనెగండ్ల మండల కమిటి సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షులు మారేసు అధ్యక్షతన బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. కెవిపిఎస్ మండల కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి. ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్ లు మాట్లాడుతూ రాష్ట్రం లో నూతనంగా కొలవు తీరబోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు మరియు స్వాగతం తెలియజేసారు. గత ప్రభుత్వం అందరికి పింఛన్‌లు పెంచుతూ వచ్చిన గత ప్రభుత్వం డప్పు వృత్తి కళకు సంబంధించిన పెన్షన్ ను మాత్రం పెంచలేదన్నారు. స్మశానంలో గుంతలు తీసే వృత్తి దారులను, తంబుర కళాకారులను ఇప్పటికి వృత్తి దారులుగా గుర్తించలేదన్నారు. చర్మకారులకు ఇవ్వాల్సిన కిట్లు, వృత్తి కేంద్ర నిర్మాణం పట్ల ఎలాంటి చొరవచూపలేదని, అందుకే గత ప్రభుత్వం సామాజిక తరగతుల ఆగ్రహానికి గురి కావలసి వచ్చిందన్నారు. కొత్త గా అధికారానికి రాబోతున్న నాయకులయినా ఈ సామాజిక అసమానతలను తొలగించి, దళిత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.సమావేశంలో కెవిపియస్ మండల నాయకులు దేవదాస్, ఎస్.రంగన్న, సంటెన్న, దస్తగిరి, పెద్ద కరెన్న, కొండయ్య, మునిస్వామి, జయరాజు,అదాం,యోహాను, నగేష్, భీమన్న , రంగన్నతోపాటు మరో పదిహేను మంది నాయకులు పాల్గొన్నారు.

దోమ కాటు ప్రమాదకరం

విశాలాంధ్ర -మిదుతూరు: వర్షాల కారణంగా దోమ కాటు చాలా ప్రమాదకరమని గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు, నాగలూటి గ్రామ సర్పంచ్ టీ. ఉషారాణి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు మరియు మలేరియా సహాయ అధికారి వరప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో దోమల నివారణకు డిడిటి 50% మొదటి రౌండ్ ను 150 ఇండ్లకు గాను 145 ఇండ్లను పిచికారి చేసి ప్రజలు దోమకాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నబి రసూల్ ,మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణయ్య. కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, ఏఎన్ఎం శ్రీదేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శీనయ్యను కలిసిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - బనగానపల్లె: టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగా అధ్యక్షులు టంగుటూరి శీనయ్యను ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు గురువారం నాడు ఆయన కార్యాలయంలో కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, యాగంటి పల్లె ఉపసర్పంచ్ మౌలిశ్వర్ రెడ్డి నాగేంద్రారెడ్డి, ఖాదర్, బత్తుల భాస్కర్ రెడ్డి, బత్తుల బాలిరెడ్డి, మల్లారెడ్డి, నాగశేషులు, దస్తగిరి, తలారి హరి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా డ్రామా జూనియర్స్ సీజన్

విశాలాంధ్ర - కర్నూలు : ఎప్పటికప్పుడు కొత్తకొత్త షోలు, సీరియల్స్‌లో రెట్టింపు వినోదాన్ని అందించే జీ తెలుగు ఈ వారం మరో రెండు సర్‌ప్రైజ్ అందిచేందకు సిద్ధమైంది. అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జి తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ ఆదివారం జూన్ 9న, సాయంత్రం 6 గంటలకు ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం, ఈ నెల 10 నుంచి ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు ప్రసారం కానున్నదన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి ధృవీకరణ పత్రాలను తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్ద కడబూరులోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి కోసం ప్రవేశ పరీక్ష రాసి 40 మార్కులు ఆపైన వచ్చిన విద్యార్థులు రేపటి నుండి ప్రిన్సిపాల్ ఉపాధ్యా యులను కలిసి సరైన సర్టిఫికెట్లతో రావాలని ప్రిన్సిపాల్ రంగన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టీసీ, ప్రవేశ పరీక్ష హాల్ టికెట్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జిరాక్స్ ప్రతులను తీసుక రావాలని కోరారు.

ఛలో సిద్ధేశ్వరం

విశాలాంధ్ర - కర్నూలు : సిద్ధేశ్వరం ప్రజా శంకు స్థాపన 8వ వార్షికోత్సవం ఈ నెల 10 వ తేదీన నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిదేశ్వరం గ్రామంలో జరుగుతుందని, ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ప్రకటించారు. వేదిక ఆధ్వర్యంలో గురువారం పీవోడబ్ల్యూ కార్యాలయంలో గోడ పత్రిక మరియు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధనా సమితి నాయకులు చంద్ర శేఖర రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు శేషాద్రి రెడ్డి, ప్రతాపరెడ్డి, శివ శంకర్, సీపీఐ నాయకులు రామ కృష్ణ రెడ్డి, లాయర్ డేవిడ్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు రత్నం ఏసేపు, సుబ్బారాయుడు, రైతుకూలీ సంఘం నాయకుడు సుంకన్న, యువజన నాయకుడు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా రాయలసీమ అన్యాయానికి గురవుతూ వుందని, కొత్త ప్రభుత్వం రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కరువు నివారణ చర్యలు చేపట్టాలని, రాష్ట్ర విభజన చట్టంలో రాయలసీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల సిద్ధేశ్వరంలో జరుగనున్న 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో రైతులు, యువకులు, విద్యార్థులు, రాయలసీమ ప్రజా సంఘాల నాయకులు పాల్గొనీ జయప్రదం చేయాలని కోరారు.

బీఎస్పీకి ఓటేసిన అందరికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: బీఎస్పీకి ఓటు వేసిన వారందరికి మంత్రాలయం అభ్యర్థి గుడిపి సామేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఎస్పీన, తనపై వ్యక్తిగతంగా విశ్వాసంతో, అభిమానంతో 3589 ఓట్లు వేసిన నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యేగా నాల్గోసారి విజయం సాధించిన బాలనాగిరెడ్డికి పెద్ద కడబూరు మండల ఎస్సీ సెల్ వైసీపీ నాయకులు ముక్కరన్న, అర్లప్ప, బారుసబ్బ అనిల్, కొరవ సుందరం, దేవసహాయం, ఏసన్నలు గురువారం మంత్రాలయ మండలం రాంపురంలోని స్వగృహంనందు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, వైసీపీ రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన సాధారణ ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా సాధారణ ఎన్నికల - 2024 ప్రక్రియ జరిగిందని, సాధారణ ఎన్నికలు- 2024 ప్రక్రియకు సహకరించిన అందరికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన ధన్యవాదాలు తెలియచేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ పూర్తైన తర్వాత కౌంటింగ్ కేంద్రం నుండి తెచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్‌లో గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరచి సీల్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఇంతకుముందు పోలింగ్, ఇప్పుడు కౌంటింగ్ సజావుగా, ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల నిర్వహణకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, పోలింగ్, కౌంటింగ్ సిబ్బంది, జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఇతర అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు అందరికీ కలెక్టర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు.

మంచి పాలన అందించండి : రాంపుల్లయ్య యాదవ్

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కర్నూలు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ్ పుల్లయ్య యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలనిలేని పక్షంలో జగన్ పట్టిన గతి పడుతుందని ఆయన తెలిపారు. జగన్ నియంతల వ్యవహరించడం జరిగిందని ఇటువంటి పాలన జనం ఓటు ద్వారా బుద్ధి చెప్తారని తెలిపారు. కర్నూలు పార్లమెంటులో పూర్తి కాని ప్రాజెక్టుల పనులను చేపట్టాలని, గుండ్రేవుల, వేద వతి ప్రాజెక్టుల పనులను వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా కోసం చంద్రబాబు నాయుడు ఇండియా కూటమితో జతకటాలని, లేనిపక్షంలో మోడీని ఒప్పించి ప్రత్యేక హెూదా సాధించాలని ఆయన కోరారు. కర్నూలు జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. సిపిఎస్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు పార్లమెంట్ నియోజక వర్గంలో 70 వేల ఓట్లు పైగా ఓట్లు సాధించ గలిగానని తనకు సహకరించిన ఓటర్లకు ఉద్యోగులకు పార్టీ కార్యకర్తలకు నాయ కులకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని అని తెలిపారు. కర్నూలు డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్య నారాయణ గుప్తా మాట్లాడుతూ ఏ లక్ష్యంతో షర్మిల పీసీసీ పగ్గాలు చేపట్టిందో ఆ లక్ష్యం నెరవేరిందన్నారు. జగన్ ఓటమి లక్ష్యంగా పెట్టు కోవడం జరిగింది అన్నారు. జిల్లాలో గుండ్రేవుల ప్రాజెక్టు చేపట్టాలని అందుకు తమ పార్టీ కూడా మద్దతు ఉంటుందన్నారు. కర్నూలు జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆ దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

రైతులకి నాణ్యమైన విత్తనాలను ఇవ్వాలి

విశాలాంధ్ర- సి.బెళగల్ : విత్తన డీలర్ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామము మరియు సి.బెళగల్ లోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ఆయన విత్తన దుకాణాల యజమానులతో మాట్లాడుతూ దుకాణాల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని వారికి సూచించారు. అనంతరం పత్తి, కందులు, మరియు మిరప విత్తనాలను ఆయన పరిశీలించి రైతులు తీసుకున్న విత్తనాలకు కచ్చితంగా రసీదు బిల్లు ఇవ్వాలి అని డీలర్లతో ఆయన అన్నారు. ఎవరైనా ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కన్నా అధికంగా అమ్మితే అటువంటి దుకాణాల యజమానులపై చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన వారిని హెచ్చరించారు. అనంతరం కంబదహాల్ గ్రామంలోని శివ సాయి ట్రేడర్స్, బీరలింగేశ్వర ట్రేడర్స్, వెంకట శివ ట్రేడర్స్ నందు ప్రతి బీటీ లో హెచ్ టి పరీక్షలు నిర్వ హిస్తే నెగిటివ్ రావడం జరిగిందని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, మరియు డీలర్లు పాల్గొన్నారు.

టీజీ కార్యాలయానికి పోటెత్తిన పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఎమ్మెల్యే టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన కార్యాలయానికి పలువురు ప్రముఖులు ఉద్యోగులు, ఆ పార్టీ కార్యకర్తలు పోటెత్తారు. గురువారం మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్ నందు పలువురు టీజీ భరత్‌కు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీసీహెచ్ వెంగల్ రెడ్డి, సెక్రటరీ జవహర్‌లాల్, మాజీ జిల్లా అధ్యక్షుడు క్రిష్టఫర్ దేవకుమార్, సీటీ ప్రెసిడెంట్ కాశెన్న, క్లాస్-4 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు ఎమ్మెల్యే టీజీ భరత్‌ను కలిసి అభినందనలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ బి.రామాంజనేయులు నేతృత్వంలో నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ బి.రామాంజ నేయులు ఎమ్మెల్యే టీజీ భరత్‌కు పుష్పగుచ్చాన్ని శుభాకాంక్షలు తెలిపారు.

వేరుశనగ పంటను నాశనం చేసిన గొర్రెలు

విశాలాంధ్ర- చిప్పగిరి: అరగాలంకష్టంచి పగలనక రాత్రనక కష్టపడి వేరుశెనగ పంట బోరు కింద సాగు చేసిన పంటను గొర్రెలు పూర్తిగా నాశనం చేసిన సంఘటన గురువారం చిప్పగిరి మండలం నంచర్ల గ్రామం నందు చోటుచేసుకుంది. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామానికి చెందిన మాల వీరపాక్షి అనే రైతుకు సంబంధించిన ఆరు ఎకరాల పొలంలో వేరుశనగ పంటను సాగు చేయడం జరిగిందని, సాగు చేసి 40 రోజులైన పంటను నంచర్ల గ్రామానికి చెందిన గొర్రెలు కాపరులు అన్ని చూడకుండా గొర్రెల మందలతో వేరుశెనగ పంటను పూర్తిగా నాశనం చేశారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మధ్యనే విరుపాక్షి సొంత పొలంలోని ఆరు ఎకరాలలో బోరు వేయించుకొని ఎకరమునకు రూ. 20 వేలు చొప్పున వేరుశెనగ విత్తనాలను తీసుకొని వచ్చి వేరుశెనగ పంట సాగు చేయడం జరిగిందని అయితే గొర్రెలు కాపరులు మాత్రం వేరుశనగ పంట చేతికి అందక ముందే నాశనం నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వేరుశెనగ పంట నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని రైతు విరుపాక్షి విజ్ఞప్తి చేశారు.

కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో భద్రపరచి సీల్ వేశాం : డా జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్‌లో భద్రపరచి సీల్ వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచినట్లు డా జి.సృజన సీల్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ పూర్తైన తర్వాత కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా జిల్లాకు సంబంధించిన అన్ని ఈవీఎంలను జిల్లా కలెక్టరేట్ లోని గోడౌన్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి సీల్ చేయడం జరిగిందన్నారు. ఈవీఎం గోడౌన్‌లోని కింద అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంట్‌కి సంబంధించిన వీవీ ప్యాడ్‌లను పైన అంతస్తులో అసెంబ్లీ, పార్ల మెంట్‌కి సంబంధించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లను భద్రపరచి సీల్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన రావు, డిపిఓ నాగరాజు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.